

[www.gurujnanam.org](http://www.gurujnanam.org)

# శ్రీమద్భాగవతం ఆణిముత్యాలు

**Contributor for Bhagavatam CD 5 - 3 to 6 - 2 Animutyalu : RAJESWARI.M**

❖రేపల్లె అంతటా కృష్ణజననంతో లక్ష్మీకళతో, సంపదలతో అలరారుతూ, లక్ష్మీదేవికి ఒక విలాస క్రీడాస్థలం అయ్యింది.

❖భాగవతశైలి  చాల చిత్రమైనది. యోగభాష ఇది,యోగపరమైన అద్భుతాలు ప్రతిచోటా కనబడతాయి.

❖గోభక్తుడు గోవిందుని అనుగ్రహానికి పాత్రుడు. గోప్రశంస వింటే కృష్ణస్వామి ఆనందభరితుడు అవుతాడు.

❖కృష్ణ లీలలు ఎన్నిమారులు  విన్నా నిత్యనూతనంగా అనిపిస్తాయి. ప్రతిలీలలో గోపాలకృష్ణుని మంత్రాలు ఉంటాయి.

❖కృష్ణచరిత్ర అనేక ఉపాసనల ఫలం ఇస్తుంది.

❖ఆశ్చర్యందగ్గర ఆగి ఆలోచిస్తే అద్భుతం బయట పడుతుంది.

❖దుర్బుద్ధితో వచ్చిన పూతనకి ముక్తి ఇచ్చేడు స్వామి. కృష్ణుని తాకిన

gurujnanam.org

పూతనశరీరం దివ్యం అయిపోయింది, కృష్ణార్పణమైపోయింది. పూతన ప్రాణాపహరణ లీల విన్నవారికి అనేక రుగ్మతలు పోతాయి.

❖శంకరభగవద్పాదులువారు ఈ పూతనముక్తిలీలకి పరవశులై, ఈవిధంగా వ్యాఖ్యానించారు. పరశువేదికి ఏ లోహం ఎలా తగిలిన బంగారంచెయ్యడమే దానిగుణం. ఆశ్రయించినవారిని ముక్తులను చెయ్యడమే పరమాత్మ లీలావిశేషం. మోక్షప్రదాత కృష్ణభగవానుడు.

❖స్వామి విశ్వరూప అవతారం మరొక అద్భుతం.భగవానుడు విశ్వరూపుడు, సర్వావతారలకు మూలమైనది. అపరిమితంగా ఉండడం, పరిమితంలో కనబడడం ఆయన యోగమాయ. విశ్వరూపుడుగానే సంచరించేరు స్వామి. పరిపూర్ణ బ్రహ్మంగానే వున్నారు.

❖అర్జునునికి విశ్వరూపసందర్శన సమయాన , భగవంతుడు రూపు మార్చలేదు, చూసేవాని (అర్జునుని) చూపు మార్చేరు.

❖భగవద్ నామ ఉచ్చారణ, స్మరణ, అర్థవిచారణ అనే వాక్, మనో, బుద్ధులతో చేసే సాధన ఫలితం; పాపదహనం ముందుగా, శుద్ధి తరువాత, ముక్తి చివరగా ఇస్తుంది. ఇది కృష్ణమంత్ర ఉపాసన. నామస్మరణ మరణంవరకు చెయ్యాలి.

❖కృష్ణనారాయణుని నామకరణ అద్భుతఉత్సవం:

కృష్ణుడు వేదవేద్యుడు, అనంతనామాలు కలవాడు,

నారాయణుడు తన అవతారానికి తగ్గ పేరు గర్గమహాఋషికి దర్శనం చేయించారు.

gurujnanam.org

"కృష్ణ" అన్న నామకరణం చేసారు.

మంత్రశాస్త్ర సహాయంతో కృష్ణ నామానికి అర్థం తెలుసుకొందాము:

భగవద్ నామానికి యోగం, సంస్కారం ఉంటాయి.

అవి 1 . లీలార్థం : లీలలో పనిబట్టి చెప్పే పేరు లీలకే పరిమితం,

2 .పరమార్థం: పరబ్రహ్మ పరంగా.

"లీలను ఆస్వాదిందాం, పరమార్థంగ్రహించి కైవల్యం పొందుదాం".

కృష్ణ పేరుకి లీలార్థం : నల్లనివాడు

పరమార్థం; 1 . కర్షించి, "ఆ" అన్న ఉపసర్గ పెడితే ఆకర్షణ, ఆకర్షించి లాగుతాడు తనలోకి, మరల బయటికి రానివ్వడు. జనన మరణాలలోకి పడనీయకుండా తనలోకి ఐక్యం చేసుకునే తత్త్వం, కృష్ణ తత్త్వం . సర్వజగత్తును ఆకర్షించువాడు, కృష్ణ కథ అంతా ఆకర్షణకథే.

2 . క్రిస్ అంటే "సత్" ఎప్పుడు ఉండేవాడు,

"న" కారం చిత్ ఆనందం, అంటే చిదానందం.

కృష్ణ అంటే సచ్చిదానంద స్వరూపుడు.

3 . మోక్షప్రదాత. 4. కాలస్వరూపుడు

శ్రీకృష్ణుని మృద్భక్షణము - విశ్వరూప ప్రదర్శనము.

యశోద ఒక భూమికనుండి మరో భూమికలోనికి వెళ్లిన స్థితి, ప్రకృతి తత్త్వ వివేచన అంతావుంది. పంచభూతాలు, ఇంద్రియాలు, అధిష్ఠానదేవతలు, త్రిగుణాలు, తత్త్వాభిమానం దేవతలు ఆత్మతత్త్వని చూస్తుంది యశోద.

gurujnanam.org

" కలయో వైష్ణవమాయయో యితర సంకల్పార్థమో
సత్యమో తలఁపన్ నేరక ఉన్నదాననో యశోదాదేవి గానో "

సత్యదర్శనంతో సమస్త విశ్వదర్శనం అయ్యింది యశోదమ్మకి. అది సత్యావిష్కరణ, ఆఖరున భూగోళం, అందులో రేపల్లె, కృష్ణుడి నోటిలో విశ్వరూపాన్ని చూస్తున్న యశోదాదేవిని, యశోద చూస్తుంది. తన దేహాన్ని సాక్షిభూతంగా చూస్తుంది. అంటే దేహాతీత స్థితి, అదే ఆత్మస్థితి అంటే మహాయోగికి లభించే ఒకానొక దర్శనం యశోదకి కల్గింది.

హరి ఎవరు? వేదములలో ఎవరిని యజ్ఞపురుషుడు అని కీర్తించేరో, వేదాంతం(ఉపనిషత్) ఎవరిని బ్రహ్మము అన్నదో,
సాంఖ్యం ఆబ్రహ్మమును ఆత్మ అన్నదో, యోగం సమాధిలో పొందవలసిన వస్తువు ఎవరని చెబుతుందో, భక్తులచేత గానం చేయబడినది ఎవరినో, ఆ పరమాత్మ సాక్షాత్తు శ్రీకృష్ణుడే.

ఆ శ్రీకృష్ణపరమాత్మని లాలించేరు యశోదానందులు. ఎంత భాగ్యవంతులోకదా ! ధన్యురాలు యశోద, వేడుకతో కృష్ణుని ముద్దాడింది.

శ్రీకృష్ణంశరణం మమ

భావిస్తేనే భాగవతం. సత్యద్రూపమైన ఉన్న వస్తువునే భావిస్తున్నాము. నిత్యలీలాధామం అయిన వ్రజభూమిని స్మరించుకుందాము .

ఉపనిషత్ ప్రతిపాదమైన పరమాత్మ యోగులకు ఆత్మజ్ఞానం అనే బ్రహ్మానందం ప్రసాదిస్తున్నారు. లీలలతో భక్తులకు అదే ఆనందం అనుగ్రహిస్తున్నారు.

gurujnanam.org

◈యోగరహస్యాలు, జ్ఞానరహస్యాలు మేళవించినవి అత్యంత ప్రధాన లీలలు. తాత్విక జ్ఞానం, తాత్వికపిపాస కలవారికి అందులో ఒక
మాధుర్యం కనబడుతుంది. లౌకిక దృష్టి వదిలిపెట్టి కృష్ణపరమాత్మ లీలలో తధాప్యం చెందిన వారికి "భావసమాది" కలుగుతుంది. భావసమాది పొందడానికి అనువైన ప్రాంతం "బృందావనం". కృష్ణభక్తిలో ఇటువంటి భావసమాది పొందినవారు ఎందరో వున్నారు. మనం భావనాత్మకమైన యోగం లోకి ( సమాధి కాకపోయినా), భావంలోకి ఈ కృష్ణలీలలలో పొందుదాం.

◈దామోదర లీల దివ్యమైన లీల. దధికుంభం పగలగొట్టడం, ఉలూఖల బంధనము, గంధర్వులకు శాపవిమోచనం ఘట్టాలతో అలరారుతుంది.

◈యశోదతల్లి పట్టుకొన్నా పట్టుబడని నిన్ను పట్టుకొంటానని పట్టుదలతో ప్రయత్నము చేసి అలసిపోయింది, దయతో తనను తాను బంధించుకొన్నాడు. ఆవిడ బంధించలేదు. తనంతతాను ఆ బంధనాన్ని స్వీకరించేరు కృష్ణస్వామి.
భాగవతోత్తములైన వల్లభాచార్యులు అన్నారు; భగవానుడు అనుగ్రహించి బంధింపబడ్డాడు, అని భగవంతుని పక్షం చెప్పేరు.
చైతన్య మహాప్రభు అన్నారు; యశోద భక్తితో బంధించింది, భక్తపరాయణుడు భగవంతుడు అని భక్తుని పక్షం చెప్పేరు. రెండు పక్షాలు పరమాత్మే.

◈శుకయోగీంద్రులు పరవశించి అన్నారు; "సర్వతంత్ర స్వతంత్రుడు భక్త పరతంత్రుడు అని ఋజువు చేసేరు".

◈కృష్ణావతారం మాధుర్యమైన అవతారం. కృష్ణయ్యది మహాలక్ష్యం. విస్తారమైన

gurujnanam.org

ప్రయోజనం. కృష్ణుడు అందరివాడు. తాను పరమాత్మ అన్న భావన ప్రకటిస్తూ వున్నాడు. అరమరికలు లేకుండా పరమాత్మ భావన చూపించేడు. భక్తుల బంధనాన్ని విడిపించడానికి తాను బందీఅయ్యాడు. భాగవత ప్రధానమైన నారదఋషి వాక్యం నెరవేర్చడానికి ఈ దామోదరలీల.

❖దామోదరలీలని భక్తిపరమైన యోగశాస్త్ర పరంగా చూడవచ్చు. యశోద భగవంతుణ్ణి ఒళ్ళో పెట్టుకొంది. అది "సమాధి" స్థితి. ఎవరికీ దొరకని పరమాత్మ ఒదిగిపోయాడు. యశోద ప్రాపంచకవాసనలతో భగవంతుడిని మరచిపోయింది. మరల భగవంతుడిని పట్టుకోవడం కష్టం. యశోద పరుగుపెట్టింది. పట్టుకోడానికి, "ధారణ"కి ప్రయత్నించింది. పట్టుకొంది, అది నిలుపుకోవాలి. తాళ్లతో కట్టింది, అది "ధ్యానం". ధ్యానానికి అడ్డు ఈ జన్మలో సంపాదించుకున్న పాశములే. అహం, మమ అనే పాశములు త్రెంచి, నీకు వున్న ద్వందాలను తీసి "ముక్తి" ఇస్తాడు. భక్తియోగం చూపించిన దామోదరాలీల దివ్యమైనది.

❖కృష్ణార్పణం అనే యోగానికి ఒక అద్భుత కథారూపం ద్వారా చూపించేరు. నీవు ఇచ్చింది కృష్ణార్పణం చేస్తే , నీకు మరోవిధంగా అనుగ్రహిస్తాడు. భగవంతుడు ఏమిఇస్తాడో అని గమనించకుండా ఇవ్వడమే "కృష్ణార్పణం".

❖కృష్ణ స్వామి పాదాల ధ్యానం :

వేదాంతాల పద్మాలలో వికసించిన పాదాలు.హృదయ పద్మాలలో భాసించే పాదాలు. లక్ష్మీదేవి హస్తములలో లాలించే పాదాలు.

❖కృష్ణుడి పాదాలు ఆవుపేడ అంటించుకొని వ్రజభూమిలో తిరుగుతున్నాయి. ఆ

gurujnanam.org

మట్టి, గోపకలు ఎంత ధన్యులో, స్వామి వారితో ఆడుకొంటున్నాడు.

◆సంచరిస్తున్న జీవులకు కృష్ణలీల స్మరణ చేస్తుంటే బ్రతుకు ఆయాసం తెలియదు.

◆బృందావన ప్రవేశానికి అర్హత, యోగం కావాలి. భూమి కాదు, దివ్యభూమిక బృందావనం.

◆◆ చిన్నికృష్ణ నిన్ను చేరి కొలుతు◆◆

◆దశమస్కంధం లో వ్రజభూమియైన నందగోకులం కృష్ణలీలలతో అలరారుతుంది. తొమ్మిది స్కంధాలోఅందరు  ఎవరిని ఆరాదించేరో, ఆ ఫలంస్కంధం కృష్ణుడు. నవలక్షణాలు ఎవరు కలిగివున్నారో ఆపరమాత్మ కృష్ణుడు గురించి దశమస్కంధం.

◆కృష్ణపరమాత్మ అనుభూతి హృదయానికి తాకలంటే, బృందావనమట్టి మనకి తగలాలి. కృష్ణరసాన్ని పానంచెయ్యాలన్న, కృష్ణసముద్రంలో లీనం అవ్వాలన్న బృందావనాన్ని ఆశ్రయించాలి. బృందావనంలోని మొలచిన గరిక కూడా పవిత్రమే.

◆సాధకుడు సాధన అనే యోగభూమికలో  ఒక్కోస్థితి దాటుకుంటూ వెళితే, ఎప్పుడో ఒకప్పుడు నీలవర్ణం ధర్శనం ఇస్తుంది, అంటే ఆ సాధకునికి పునర్జన్మ లేదు.  కృష్ణుడు కృష్ణాతీరానికి చేరుకొన్నాడు. యమునానదికి మరోపేరు కృష్ణ. యమున నల్లనిదియైన నీలవర్ణం,కృష్ణయ్య నల్లనివాడైన నీలవర్ణుడే. నీలవర్ణం పరబ్రహ్మ యొక్క ఒకానొక సంకేతం, నదిలో(యమునలో), నదీతీరంలో(కృష్ణ సంచారంలో) నీలవర్ణం కనబడుతుంది. అది బృందావన

gurujnanam.org

ప్రాంతం.

🔸కృష్ణావతార తత్త్వం: జ్ఞానులకు పరబ్రహ్మ, భక్తులకు పరదైవం, అజ్ఞానులకు నరబాలుడు.

🔸పరమాత్మ భావప్రకటనే లీల. యోగులకు కూడా లభ్యం కాని ఆయన గోపబాలలతో ఆడుకొంటున్నాడు. గోపాలురు ధన్యులు.

🔸కృష్ణభక్తులు, కృష్ణలీలలు మరల మరల వినాలని అనుకుంటారు. ఎప్పుడు విన్నా కొత్తగా విన్నట్టే వింటారు. వినడం భక్తుల లక్షణం, అలా ఉండడం భగవత్ కథాలక్షణం. మాటకి, మనస్సుకి, చిత్తానికి హాయిగొలిపేది కృష్ణకథ.

🔸భగవతోత్తములు భగవంతునికధలు ప్రియంగా వింటారు.

🔸అత్యంత మహోత్కృష్టమైన లీల "చల్దులారగించుట, బ్రహ్మ గోవత్సములను గోపబాలకులను అంతర్ధానం చేయు లీల", శుక యోగీంద్రులు ఆలీలను స్మరించగానే ధ్యానం( అంతర్ముఖుడై) లోకి వెళ్ళిపోయారు. ఇది ఒక రహస్యలీల.

🔸గోపాలబాలురు కృష్ణునితో చల్దులారగించుట : స్వామి ఏవిధంగా వాళ్లతో కలసి చల్ది తింటున్నాడో ఆమూర్తిని జ్ఞానిస్తే అన్నలోపం ఉండదు, ఆరోగ్యకరంగా అన్నం పుష్టినిస్తుంది.

🔸ఒక్కొక్క లీల ఒక్కోమంత్రమూర్తి, ఒక్కొక్క లీలస్మరణ ఆ మంత్రమూర్తి ఉపాసన.

🔸భాగవతశైలి సర్వపురాణాలకు భిన్నం. మూలశ్లోకాలు సంస్కృతంలోనివి మంత్రసమ్మతం. శబ్దం ఒక్కసారివింటే, అందులోని అంతర్ సంగీతం ఎంతో

gurujnanam.org

మధురం. ఛందస్సు ఆ అనుభూతికి తగ్గట్టు  ఉంటుంది.  శైలి విన్యాసమే వేరు. చదువుతుంటే సంగీతం వినిపించడం ఛందస్సు లక్షణం.

భక్తవత్సలుడై చల్దిముద్దలు తినే స్వామిని ఏ భక్తుడు వదులుకుంటాడు.

హరిఅంటే హవిస్సులు స్వీకరించినవాడు. ఇంద్రాదిదేవతలతో కలసి యజ్ఞస్వరూపుడైన పరమాత్మ అతిపవిత్రమైన హవిస్సులు ఆరగించే స్వామి,  గోపబాలకులతో  కలసి చల్దులు తింటున్నాడు.ఎంత రమ్యమైన దృశ్యం.

శుక యోగీంద్రులు ధ్యానంలో దర్శించి కళ్లకు కట్టినట్లు వర్ణించేరు. పోతనగారు ధ్యానంతో తన తపస్సుతో పండించుకొన్నారు. ఇద్దరూ ధన్యులే.

అంతుబట్టని వేదాంతరహస్యాలు లీలగా అందించారు స్వామి. కృష్ణావతారం అందుకనే “సౌలభ్యావతారం”.

అచ్యుతాత్ముడు : అచ్యుతుని యందే మనస్సు అర్పించినవారు,  శుక యోగీంద్రులకు కృష్ణునిమీద ఎంతప్రేమ వుందో గోపాలురమీద అంతే ప్రేమ వుంది.

కృష్ణస్వామి భీభయం; భయాలకు కృష్ణుడుఅంటే భయం. ఆయనఉండగా మనకేమిభయం. అభయస్వరూపుడు కృష్ణుడు.

కృష్ణావతారం దేవాదిదేవ అవతారం. పరిపూర్ణ నారాయణబ్రహ్మముగా భూమిమీద తిరిగేరు. పరబ్రహ్మ మానవుడుగా తిరిగినప్పటికీ పరబ్రహ్మ భావన చెక్కుచెదరకుండా సంచరించేరు. అదే కృష్ణుడు.

గోపాలురుగా, గోవులుగా యధాతధంగా మారి తానే తానై క్రీడించేరు కృష్ణుడు.

gurujnanam.org

ఇక్కడ శంకర భగవత్పాదులువారు ఒకానొక ఉపనిషత్ మంత్రం సూచించారు. "బృహదారణ్యక ఉపనిషత్"లోనిది. నిప్పునుంచి రవ్వలవలె, పరమాత్మనుండి ప్రకటించబడిన సర్వప్రాణులు యందు ఆయన నిప్పురూపంగా , సచ్చిద్రూపంగా భాసిస్తున్నాడు. ఇక్కడ అది చూపించేరు. ఈశ్వరభావప్రకటన ఇది.

ఆత్మరూపుడైన గోవిందుడిని చూడాలి.

◈ఋషిఅంశాలు దూడలుగా, దేవతలఅంశాలు  గోపబాలకలుగా, నారాయణమండలాలు గోచరిస్తున్నాయి బ్రహ్మదేమునికి.

విష్ణుమాయలో బ్రహ్మమాయ ఎంత? "సర్వం విష్ణుమయం".

◈అంటకుండా అనుగ్రహించడం పరమాత్మ స్వరూపం. ఆత్మరూపుడై అందరిలో సమంగా ఉంటాడు. ఇదే బృహదారణ్యక ఉపనిషత్ లో" సమదృష్టి పరమాత్మ".

◈కృష్ణపరమాత్మ ఉనికిచేత బృందావనం కేవలసుద్ధసత్వ భూమికగా వుంది. సహజ వైరం కూడా లేదు, క్రోధాది వికారాలు లేవు, పరమపావనమైనది.

◈◈ అమృతశాస్త్రం భాగవతం◈◈

◈చైతన్య మహాప్రభువు అన్నారు: భక్తుడు ముక్తిని అడగడు. ఎన్నిజన్మలు ఎత్తిన నీమీద అవ్యాజమైన భక్తి ఇమ్మని అడుగుతారు ఎందుకంటే భాగవదనుభూతే ముక్తి అయితే, ఇక్కడే ముక్తి పొందే అవకాశం భక్తికి మాత్రమే సాధ్యమైంది.

◈సముద్రం ఆధారంగా కెరటాలు భాసించినట్లు, మాయతో కలిగిన ఈ జగత్తు పరమాత్మని అధిష్ఠానముగా కల్గినది.

◈బ్రహ్మ గోవత్సములను, గోపబాలకులను అంతర్ధానం చేసినప్పుడు, కృష్ణుడు

gurujnanam.org

తానే బాలురు రూపంలోను, దూడల రూపములు ధరించెను. ఇది ఉపనిషత్ ప్రతిపాద్యమైన ఈశ్వరభావప్రకటన.

❖శ్రీమద్భగవద్గీత 18 వ అధ్యాయములో విభిన్నములగు సమస్త భూతములయందు అభిన్నముగా వెలయుచున్న అద్వితీయ అక్షర పరబ్రహ్మ చూడమని అర్జునునితో కృష్ణుడు చెప్పెను. “ఏకం అద్వితీయం బ్రహ్మ” అన్న సత్య నిర్ధారణ మరిఒకసారి ఈ లీలలో చూపించారు  కృష్ణుడు.

❖బ్రహ్మస్తుతి : వేదార్ధలు చూపించడానికి భగవానుడు ఒక దివ్యమంగళ విగ్రహం ధరించి లీలలు చేసారు "సర్వం విష్ణుమయం” అన్న శృతి వాక్యం ప్రత్యక్షం చెయ్యడానికి “సర్వ ” స్వరూపుడై చూపించాడు .

❖భక్తుల పాదధూళి కణం బ్రహ్మపదవి కంటే గొప్పది.

❖ఇంద్రియాల అదిష్టానదేవతలు రుద్రుడు మొదలైన 11 మంది దేవతలు. నందగోకులంలో ఉన్నవారందరూ ఇంద్రియాలు అనే పాత్రలతో కృష్ణామృతాన్ని పానం చేస్తున్నారు. అంటే 11 మంది ఇంద్రియ దేవతలు అదృష్టవంతులు.

❖గోపాలురకు సమస్తజీవితము ముకుందుడే .

❖బ్రతుకంతా భగవంతుడు కావాలి.

❖బ్రహ్మ చేసినది స్తోత్రం కాదు, భక్తి శాస్త్రం, భక్తికి ఫలం చెప్పిన శాస్త్రం.

❖వ్రజవాసుల భక్తి ఆత్మనివేదన రూపమైన పరాభక్తి. పరాభక్తికి ఫలం చెప్పిన శాస్త్రం బ్రహ్మ స్తుతి.

❖బ్రహ్మ ఊహకి అందటంలేదు , కృష్ణ స్వామి వ్రజవాసులకు ఏమి ఇస్తాడు అని.

gurujnanam.org

తమదైన సమస్తం నీకు అర్పించేరు, దేహము, ప్రాణము, అంతఃకరణం అన్నీ నీవే అనుకున్నారు. అలౌకికమైన ముక్తి ఇస్తావు. సర్వఫలములకు రూపమైన మహాఫలం, మరల తిరిగిరానిది, మోక్షం ఇచ్చారు గోపాలస్వామి.

బ్రహ్మ స్తుతి చివరగా, జగన్నాధుడవు నీవు, జగత్తును నీకు అర్పిస్తున్నాను, అంటే సృష్టికర్తనైన నేను నా అహంని నీకు అర్పిస్తున్నాను. కల్పపర్యంతం వరకు నీకు నమస్కారం. "భగవన్ నమస్తే" , కల్పాంతం వరకు నిన్నే గుర్తుపెట్టుకొని, నా అహంకారాన్ని నీకు అర్పణ చేసి జీవిస్తాను అని బ్రహ్మ అన్నారు.

మనం గ్రహించవలసిన భావం; నీవు మెలుకువగా వున్న కాలమంతా, బుద్ధిపనిచేస్తున్నంతసేపు భగవంతుడుని నమస్కరించాలి.

ఆత్మజ్ఞానమే శ్రీకృష్ణుడు. దేహానికి అతీతమైనది ఆత్మ, సృష్టిలో అందరికి "నేను" అన్న ఆత్మయే ఇష్టం. ఆత్మకంటే ప్రియమైన వస్తువు మరిలేదు. ఆత్మస్వరూపుడైన కృష్ణుడిని తమపిల్లలకంటే ప్రేమగా వ్రజవాసులు చూసుకున్నారు.

లీల పండులాంటిది. తత్త్వం రసం వంటిది. లీల అనే ఫలంతో ఆనందం అనే రసాన్ని ఆస్వాదించాలి. అంటే లీలతో కూడిన రసాస్వాదన చెయ్యాలి.

భగవత్ కైంకర్యాలు శరీరాదులతో చేసిన పాపాలు పోతాయి.

గోపకులు స్వామికి పూజచేస్తునట్లుగా చేస్తున్నారు:
అతి మోదముగా, హితవుతో, ఉత్సహించి, బాంధవంతో, ప్రియంతో, మాధవునకు ఎన్నో విధాలైన పనులు చేసేవారు. దానితో వారి పాపరాశులు

gurujnanam.org

భస్మములైపోయాయి.

❖కాళీయమర్ధనం -అమృతావతారం. యోగేశ్వరులకు ఈశుడు, తన చూపులనే అమృతధారలతో గోపకులను రక్షించేడు. ఉభయ సంధ్యలలో ఈ లీల స్మరిస్తే భయం ఉండదు.

❖బ్రతుకుమడుగుని మనస్సు అనే సర్పం ఎంతవిషం చేస్తుందో, ఎన్ని తలపుల తలలో, ప్రతి తలలో విషం, ప్రతితలపులో విషం, స్వామి దుమకవయ్యా నా బ్రతుకుమడుగులో. అప్పుడు  దేనిగురించి భయం ఉండదు. ఇది విషహరణ లీల.

❖❖ కృష్ణస్తు లీలామయం ❖❖

❖ప్రకృతిలో కలిసి తిరిగే కృష్ణబాల్య లీలలస్మరణలో తరిద్దాము.

❖కాలస్వరూపుడు కృష్ణపరమాత్మ, భిన్న భిన్న కాలాలలో ఒకే కృష్ణునుని, ఒకే ఆనందాన్ని గోపకులు ఎన్ని విధాలుగా అనుభవించారో చెప్తున్నది "ఋతువర్ణనలో" వున్న ప్రత్యేకం.

❖తాపత్రయాలు ( ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆదిదైవిక) పోగొట్టే పరతత్త్వం ఒక్కటే, అదే బ్రహ్మతత్త్వం అది కృష్ణుడు.

❖తాపం పడడం అనే దుర్లక్షణం జీవలక్షణం.

ఆ జీవలక్షణం పోగొట్టడమే తాపత్రయ శాంతి. తాపాలు శాంతిస్తేనే ముక్తి. అందుకనే శాంతిమంత్రాలలో మూడుసార్లు శాంతి, శాంతి, శాంతి.

❖ఆర్తిలో "హరి" అనేవాడు ధన్యుడు.

❖ఆమ్నాయము అంటే వేదం వల్లెవేయడం, శాస్త్రమార్గంలో అభ్యసించడం

gurujnanam.org

నిరంతరం చేస్తేనే, అవి అందుబాటులో ఉంటాయి. అధర్మ మార్గాలు మూసుకుపోతాయి. అభ్యాసం లేకపోతే కలికాలంలో వేదం వేషంవేసుకొన్న అవైదిక ధర్మాలు వస్తాయి. వేదమార్గాలు మూసుకుపోతాయి.

❖గోపవాసులు మారుతున్న ఋతుసౌందర్యంతో మారని కృష్ణ సౌందర్యంతో కలసి అద్భుతమైన అనుభూతి పొందుతున్నారు. కృష్ణునితో వున్న కాలసౌందర్యం దర్శించుతున్నారు.

❖వేసవికాలం చల్లగా వుంది, ఎందుకంటే అక్కడ ఒక గొప్ప మబ్బు వుంది. అది కృష్ణమేఘం.

❖నిర్మలమైన బృందావనం అనే ఆకాశవీధిలో కృష్ణుడనే మేఘం కీర్తిమంతమై ఒప్పింది.

విశ్వమోహనమైన వేణునాదం : మేఘ గర్జన

నిర్మల దరహాసం : మెరుపు

నెమలిపింఛం : ఇంద్రధనస్సు

కన్నులకరుణామృతధార : వర్షం

ఇలా సంచరించిన కృష్ణుడనే మేఘం గోపకులు, మునులనే చాతకాల తాపాలను రూపు మాపింది.

❖శరదృతువు లోని శరత్ పౌర్ణిమకి ఒక ప్రత్యేకత వుంది. యదువంశంలో కృష్ణచంద్రుడు ఉదయించిన విధంగా శరత్ పూర్ణిమ చంద్రుడు వున్నాడు. పౌర్ణిమ నాటి కృష్ణచంద్రుని ధ్యానిస్తూ నమస్కరిద్దాము.

gurujnanam.org

❖వేణుగీతం : బ్రహ్మవిద్యలో నాదయోగంగా చెప్పబడుతూ, భక్తిలో భగవంతుని కృపాయోగంగా వర్ణింపబడుతూ ఉన్నటువంటి వేణుగీతము రమ్యమైనది. కృష్ణభక్తులకు అమృతరసాయనము.

❖భాగవతములో గోపికలునుండి వచ్చిన గీతలు:
వేణుగీతము, యుగళగీతం, గోపికాగీతలు, భ్రమరగీతలు.

❖బ్రహ్మము చెప్పిన గీతలు, బ్రహ్మానుభవంతో  చెప్పిన గీతలు వున్నాయి.  వేణుగోపాల కృష్ణతత్త్వం  చెప్పిన వేణుగీతము దేవగాంధర్వం కంటే గొప్పది. వేణుగీతము బ్రహ్మ గాంధర్వం.

❖వేణుగీతము శరత్కాల స్వచ్చత ఏర్పడిన తరువాత వచ్చిన నిండైన పౌర్ణిమనాడు ప్రారంభమైనది. చతురమైన నటమూర్తి కృష్ణుడు పిల్లనగ్రోవితో స్వరభేదాలు చూపుతూ బ్రహ్మ గాంధర్వ గీతం ఆలపిస్తున్నాడు. సాధకుడు సాధన దశలో ఒక్కో స్థితి దాటుకుంటూ వెళ్లడమే ఋతువుల వర్ణన. కృష్ణ నామస్మరణతో సాధకుడు ఆ స్థితులు దాటుతున్నాడు. గోపికలకు కృష్ణుని వేణుగానం భగవద్ స్మృతిని ఉదయింపచేసింది.

❖కృష్ణ వేణుగానం లోకాలను పరవశించి, మైమరపింపచేస్తుంది. బృందావనం నేల మెరిసిపోతుంది. స్వామి త్రిభంగీ ఆకృతిలో సర్వభూత మనోహరమైన వేణుగానం చేస్తున్నారు. త్రిభంగీ లోని మూడువంపులు ఏమిటంటే "అ,ఉ,మ" తో కలసిన ప్రణవమే ఆ ముప్వంకల కృష్ణరూపం. భక్త కల్పవృక్షం నీడన స్వామి వున్నారు.

❖ప్రతివానిలో ప్రాణగానం అనే లయాత్మకమైన గానం వుంది. లయతప్పితే గతి

gurujnanam.org

తప్పుతుంది.

◈మనం వేణువులమే. మన శరీరం అనే వేణువులో ప్రాణగానం అనుభవిస్తున్నాం. కానీ ఊదుతున్నవాడిని చూడలేకపోతున్నాము. నీ ప్రాణేంద్రియ, మనోబుద్ధుల బృందావనంలో, మనలో బృందాలలో వున్న శరీరవనంలో, హృదయమనే సంకల్ప కల్పవృక్షం దగ్గర నీశ్వాస ప్రాణగానాన్ని ఊదుతున్న పరమాత్మని తెలుసుకో.

◈వేణువు తత్త్వం: వేణువుకి 6 రంధ్రాలు ఒకవైపు, ఒక్క రంధ్రం విడిగావుండి, 7 రంధ్రాలు ఉంటాయి. ఆ ఏకరంధ్రం నుండి ఊదితే, ఆరు రంధ్రాలు మూసి తెరిస్తే గానం వస్తుంది. భిన్నరాగాలు, భిన్నస్వరాలు వస్తాయి, భిన్నత్వానికి కారణం ఏకమైన నాదమే, అది ఏకరంధ్రం నుండి వస్తుంది. ఎవరివలన వస్తుంది? ఏకరంధ్రం నుండి ఊపిరి ఊదుతూ వున్న ఏకస్వరూపం ఒకటి వుంది. మనలో మూలాధారంనుండి ఆజ్ఞాచక్రం వరకు ఆరు రంధ్రాలు, పంచభూతతత్త్వాలు, మనస్తత్త్వాలు ఒక్కొక్కసారి ఒకో తత్త్వం  శరీరంఅనే వేణువు పాట సాగుతుంది. వీటిఅన్నింటిని నడిపించే శక్తి  బ్రహ్మరంధ్రము నుండి ప్రసరిస్తున్న  ఈశ్వరశక్తి. వెన్నువేణువులో ఉపిరిపాట పలుకుతుంది. ఆ పాటపాడే నాదం దగ్గరవుండే పెదవి యొక్క మెత్తదనాన్ని పట్టుకొంటే, ఏ వేణువుకూడా నేను ఎంత అందముగా పాడేను అని అనుకోదు, పాట ఎంతఅందముగా స్వామి పలికిస్తున్నాడో, ఆ మాధుర్యం స్వామిదే అనిగ్రహిస్తుంది.

◈నీలోపల వేణువు ఊదుతున్న స్వామిని చూడాలి. ఆయన ఎప్పుడూ నీలోపల

gurujnanam.org

ఊదుతూనే ఉంటాడు. ఉన్నవాడిని చూడడమే ధ్యానం. ఎక్కడో బృందావనంలో యమునాతీరంలో స్వామి వేణుగానం చేస్తున్నట్లు ధ్యానిస్తే, నెమ్మదిగా అనుభూతిలోనికి తెచ్చుకొంటే, ఆ ప్రశాంతస్థితిలో నీలో దర్శనం ఇచ్చే స్వామి, నువ్వుఅయి అనుభూతిలోనికి వస్తావు.

స్వామి పాదపద్మాలు ఏడు చిహ్నాలుతో ఉంటాయి.

కమలం: ధర్మం, జ్ఞానంతో కూడిన సత్వం

శంఖం : శాంతం

అంకుశం : నిగ్రహం

వజ్రం : పాపనాశనం

యవధాన్యం : ధాన్యసంపత్తి

చక్రం : జ్ఞానం

హాలం : సంపదలు ప్రసాదిస్తుంది

పాదాలు ధ్యానిస్తే, ఆ ఏడు ఇస్తాను అని చెప్పడానికే స్వామి సంకేతంగా ధరించేరు.

కాత్యాయిని వ్రతం : రాధాదేవి మరోరూపం కాత్యాయిని అమ్మవారు.

గోపికావస్త్రాపహరణ : తత్త్వం గంభీరమైనది.

వ్రత అపచారం, వ్రతలోపం, జరగకుండా చూసారు స్వామి. ఉపాధిగతమైన పాశములు, లజ్జ, శంక, జుగుప్స, భయం, కులం, జాతి, శీలం. ఈ పాశాలు చేదిస్తేనే పరమాత్మ అనుభవం లభిస్తుంది. దేహాభిమానం పరిత్యాగం చేస్తేనే స్వామి

gurujnanam.org

లభిస్తారు. స్వామి గోపికలకు దీక్షా మంత్రాలు ఇచ్చేరు. వారి సాధన కొత్తమలుపు తిరిగింది.

◈◈ గోపికాయోగం-వేణుగానంతో పండిపోయింది◈◈

gurujnanam.org

gurujnanam.org